


## సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లే కాదు
# న్యాయవాదులు, అకౌంటెంట్లకూ కష్టమే

- ఏఐతో వైట్ కాలర్ ఉద్యోగాలకు ముప్పు ఉంది
- మైక్రోసాఫ్ట్ ఏఐ సీఈఓ ముస్తఫా సులేమాన్ అంచనా



వచ్చే ఏడాది, ఏడాదిన్నర సమయంలో 'వైట్ కాలర్' ఉద్యోగాల్లో చాలా వరకు ఆటోమేషన్‌కు గురయ్యే అవకాశం ఉందని మైక్రోసాఫ్ట్ ఏఐ సీఈఓ ముస్తఫా సులేమాన్ హెచ్చరిస్తున్నారు. కృత్రిమ మేధ(ఏఐ) వేగంగా వృద్ధి చెందుతుండటంతో, పలు ఐటీ కంపెనీల్లో లేఆఫ్‌ల ప్రకటనలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో సులేమాన్ ఒక ఆంగ్లపత్రిక ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఆంథ్రోపిక్ క్లాడ్ మోడల్, స్టాక్ మార్కెట్లను నష్టపరుస్తున్న తరుణంలో ముస్తఫా ఇలా పేర్కొనడం గమనార్హం.

### కోడర్లకే కాదు

కేవలం కోడర్లు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లపైనే కాకుండా కంప్యూటర్ ముందు కూర్చుని పనిచేసే న్యాయవాదులు, అకౌంటెంట్లు, ప్రాజెక్టు మేనేజర్లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లపైనా ఏఐ ప్రభావం పడనుందని సులేమాన్ అంటున్నారు. రాబోయే 12-18 నెలల్లోనే ఈ పోస్టులు ఏఐతో భర్తీ అయ్యే అవకాశం ఉంద'ని పేర్కొన్నారు. 2-3 ఏళ్లలో పెద్ద పెద్ద కంపెనీల్లో ఏఐ ఏజెంట్లే సమర్థంగా సమన్వయ బాధ్యతలనూ నిర్వర్తించగలవని తెలిపారు. ఎప్పటికపుడు కొత్త విషయాలను నేర్చుకుంటూ, ఏఐ ఏజెంట్లు మెరుగవుతాయని, స్వయం ప్రతిపత్తితో నిర్ణయాలు తీసుకుంటూ వెళతాయని అన్నారు.

### మరింత సులువుగా కొత్త మోడళ్లు

ఏఐ మెరుగయ్యే కొద్దీ కొత్త మోడళ్ల సృష్టి, వాడకం మరింత సులభతరం కానుంది. పాడ్‌క్యాస్ట్ లేదా బ్లాగ్‌ను రూపొందించేందుకు కొత్త మోడల్‌ను సృష్టించే అవకాశం ఉంది. ప్రతి కంపెనీ/వ్యక్తి అవసరాలకు తగ్గట్లుగా ఏఐని డిజైన్ చేయడమూ భవిష్యత్తులో సాధ్యంకావొచ్చని ఆయన అన్నారు.

### సొంత, శక్తిమంత మోడళ్ల దిశగా

ఓపెన్‌ఏఐపై ఆధారపడడాన్ని తగ్గించేందుకు.. సొంత, శక్తిమంత ఫౌండేషన్ మోడళ్లను అభివృద్ధి చేయడంపై మైక్రోసాఫ్ట్ దృష్టి సారిస్తోందని ముస్తఫా వివరించారు. ఇప్పటికే అధునాతన ఏఐ వ్యవస్థలపై శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన అసెంబ్లింగ్, డేటాసెట్ల నిర్వహణపై మైక్రోసాఫ్ట్ భారీగా ఖర్చు చేస్తోందని తెలిపారు. జూన్‌తో ముగిసే ఆర్థిక సంవత్సరంలో కంపెనీ 140 బి.డాలర్ల (దాదాపు రూ.12.7 లక్షల కోట్ల) మూలధన వ్యయాలు చేయనుందని అంచనా.

### ఆరోగ్య రంగంపైనా దృష్టి

ఆసుపత్రుల్లో సిబ్బంది కొరత, ఎక్కువసేపు వేచిచూడడం వంటి సమస్యలకు పరిష్కారంగా 'మెడికల్ సూపర్‌ఇంటెలిజెన్స్'ను తీసుకురావాలని భావిస్తున్నట్లు సులేమాన్ తెలిపారు. మనుషుల నియంత్రణలోనే ఉండే 'హ్యూమనిస్ట్ సూపర్ ఇంటెలిజెన్స్'నూ అభివృద్ధి చేసే లక్ష్యంతో ఉన్నట్లు వివరించారు. ఏఐ ల్యాబ్‌లు తమ సృష్టికర్తల జోక్యాన్ని అడ్డుకుంటాయన్న ఆందోళనల మధ్య, కంపెనీ ఈ లక్ష్యాన్ని పెట్టుకుంది.

## అంత వేగంగా ఏమీ పోవు



ఏఐ అనేదేమీ ఒక క్లౌడ్ కాదు. దానిని కొనుగోలు చేసి సిస్టమ్‌లో పెట్టగానే ఆటోమేటిక్‌గా పని జరిగిపోదు. తాము వినియోగిస్తున్న ఐటీ వ్యవస్థలను కాదని, ఒక్కసారిగా ఏఐని పెద్ద సంస్థలు వినియోగించబోవు. ఆంథ్రోపిక్ వంటి కంపెనీలు మూలధన సమీకరణ కోసమే తెలివిగా ఏఐని వినియోగిస్తున్నాయి. ఆ కంపెనీ గురువారం 30 బి. డాలర్లు సమీకరించింది. ఏఐ వల్ల ఉద్యోగాలు పోతున్నాయని కొన్ని ఐటీ కంపెనీలు చెబుతున్నాయి. కొన్ని ఉద్యోగాలు పోయినా.. మరిన్ని ఉద్యోగాల సృష్టి జరుగుతుంది. అయినా మార్పేమీ వారు చెబుతున్నంత వేగంగా జరిగిపోదు. మరికొంత మందేమో న్యాయవాదులు, వైద్యుల స్థానాన్ని సైతం ఏఐ భర్తీ చేయగలదని చెబుతున్నారు. ఏఐపై ఒకలాంటి హైప్‌ను వీరు సృష్టిస్తున్నారు. అయితే ఏఐ ఒక విప్లవమని ఒప్పుకోక తప్పదు. ఉత్పాదకతను కచ్చితంగా ఏఐ పెంచుతుంది.

**ప్రస్తుత వ్యవస్థలు మారిపోవు:** ప్రపంచంలోని పెద్ద కంపెనీలు తమ 'లెగసీ సిస్టమ్స్'పైనే నడుస్తున్నాయి. చాలా వరకు అంతర్జాతీయ బ్యాంకులు వాటిపై ఏటా 15 బి. డాలర్ల (సుమారు రూ.1.36 లక్షల కోట్ల) వరకు ఖర్చు చేస్తున్నాయి. 12-13 డేటాబేస్‌లు వాటికి ఉంటున్నాయి. ఈ పరిస్థితుల్లో లెగసీ కోడ్‌పై ఏఐ ప్రభావం ఉండదు. ఈ నేపథ్యంలో క్లౌడ్ వచ్చి, మొత్తం ఎంటర్‌ప్రైజ్ సిస్టమ్‌ను నిర్వహిస్తుందనుకోవడం మూర్ఖత్వమే అవుతుంది.

–ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్‌ఓ మోహన్‌దాస్ పాయ్

## రూ.7 లక్షల కోట్ల
# సంపద ఆవిరి

సెన్సెక్స్ ▼1048 82627

నిఫ్టీ ▼336 25471

- సూచీలకు 1% పైగా నష్టం
- లోహ, ఐటీ షేర్లలో అమ్మకాలు

అన్ని రంగాల షేర్లలో ముఖ్యంగా ఐటీ, లోహ రంగాల్లో అమ్మకాలు తీవ్రమై మన స్టాక్ మార్కెట్ భారీగా నష్టపోయింది. సెన్సెక్స్, నిఫ్టీ 1 శాతానికి పైగా క్షీణించాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలు మన మదుపర్ల సెంటిమెంటును దెబ్బతీశాయి. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ 5 పైసలు తగ్గి 90.66 వద్ద ముగిసింది. బ్రెంట్ ముడి చమురు ధర 0.18% తగ్గి 67.41 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

✦ బీఎస్‌ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.7.02 లక్షల కోట్లు తగ్గి రూ.465.46 లక్షల కోట్ల (5.13 లక్షల కోట్ల డాలర్ల)కు పరిమితమైంది.

**ఆద్యంతం నష్టాల్లోనే..:** బీఎస్‌ఈ సెన్సెక్స్ 82,902.73 పాయింట్ల వద్ద నష్టాల్లో (క్రితం ముగింపు 83,674.92) ఆరంభమైంది. అదే ఒరవడిని కొనసాగిస్తూ 82,534.55 పాయింట్ల వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని నమోదు చేసింది. చివరకు 1048.16 పాయింట్ల నష్టంతో 82,626.76 వద్ద ముగిసింది. ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 336.10 పాయింట్లు కోల్పోయి 25,471.10 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 25,444.30 వద్ద కనిష్ఠాన్ని, 25,630.35 వద్ద గరిష్ఠాన్ని తాకింది. వారం మొత్తం మీద సెన్సెక్స్ 953.64 పాయింట్లు, నిఫ్టీ 222.6 పాయింట్లు నష్టపోయాయి.

**ఆ రెండు మినహా..:** సెన్సెక్స్ 30 కంపెనీల షేర్లలో ఎస్‌బీఐ, బజాజ్ ఫైనాన్స్ మినహా మిగతా కంపెనీల షేర్లన్నీ నష్టాల్లో ముగిశాయి. హిందుస్థాన్ యునిలీవర్ 4.35%, ఎటర్నల్ 4.26%, టాటా స్టీల్ 2.35%, టైటన్ 2.23%, టీసీఎస్ 2.17%, పవర్‌గ్రిడ్ 2.17%, రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.07% చొప్పున తగ్గాయి. బజాజ్ ఫైనాన్స్ 2.43%, ఎస్‌బీఐ 0.53% పెరిగాయి.

✦ **గాడియమ్ ఐవీఎఫ్ అండ్ వుమెన్ హెల్త్ లిమిటెడ్** పబ్లిక్ ఇష్యూ ఈనెల 20న ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ ఐపీఓ ద్వారా రూ.150- 200 కోట్లు సమీకరించనుంది.

✦ హిందుస్థాన్ యునిలీవర్ నుంచి విభజన అయిన నేపథ్యంలో **క్వాలిటీ వాల్స్** షేర్లు బీఎస్‌ఈ, ఎన్‌ఎస్‌ఈల్లో ఈనెల 16న నమోదవుతాయి.

✦ వెల్డింగ్ ఉత్పత్తులు రూపొందించే ప్రీమియర్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్, పరుపుల తయారీ సంస్థ డ్యూరోఫ్లెక్స్, ఫార్మా కంపెనీ హెగ్గాగాన్ న్యూట్రిషన్, ఓమ్ పవర్ ట్రాన్స్‌మిషన్ సంస్థల ఐపీఓ ప్రతిపాదనలకు **సెబీ** ఆమోదం లభించింది.

✦ ఈక్విటీ, ఈక్విటీ డెరివేటివ్ మార్కెట్లోకి అడుగుపెట్టే ప్రణాళికలో భాగంగా టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్)తో దీర్ఘకాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్లు **నేషనల్ కమొడిటీ అండ్ డెరివేటివ్స్ ఎక్స్ఛేంజ్** (ఎన్‌సీడీఈఎక్స్) ప్రకటించింది.

## జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ ఆదాయం రూ.4,083 కోట్లు



**ఈనాడు, హైదరాబాద్:** జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్, డిసెంబరు త్రైమాసికంలో ఏకీకృత ఖాతాల ప్రకారం రూ.4,082.77 కోట్ల ఆదాయంపై రూ.173.96 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. 2024-25 ఇదే కాలంలో సంస్థ ఆదాయం రూ.2,748.22 కోట్లు, నికర లాభం రూ.202.10 కోట్లుగా ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 9 నెలల కాలానికి ఆదాయం రూ.11,157.85 కోట్లు, నికర లాభం రూ.71.90 కోట్లుగా ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరం మూడు త్రైమాసికాల్లో కలిపి రూ.7,859.20 కోట్ల ఆదాయం, నికర నష్టం రూ.564.24 కోట్లుగా ఉన్నాయి. నిర్వహణ పరంగా కంపెనీ పనితీరు మెరుగుపడిందని యాజమాన్యం పేర్కొంది. దిల్లీ, హైదరాబాద్ విమానాశ్రయాలకు సంబంధించి రాబోయే టారిఫ్ ఆర్డర్ల అమలుతో, భవిష్యత్తులో ఆదాయం, మార్జిన్లు మెరుగుపడతాయని కంపెనీ ఆశాభావం వ్యక్తం చేసింది.

## నెఫ్రోకేర్ లాభం రూ.34.4 కోట్లు

**ఈనాడు, హైదరాబాద్:** డయాలసిస్ సేవల సంస్థ నెఫ్రోకేర్ హెల్త్ సర్వీసెస్ (నెఫ్రోప్లస్), ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ.259.7 కోట్ల ఆదాయంపై రూ.34.4 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఆదాయం రూ.197.3 కోట్లు, నికర లాభం రూ.20.1 కోట్లుగా ఉన్నాయి. వీటితో పోలిస్తే ఈసారి ఆదాయం 31.7%, నికర లాభం 71.3% పెరిగాయి. ఏప్రిల్-డిసెంబరుకు ఆదాయం రూ.733.2 కోట్లు, నికర లాభం రూ.85.9 కోట్లుగా ఉన్నాయి. కిడ్నీ సంబంధిత వ్యాధుల భారాన్ని రోగులకు తగ్గించడమే తమ లక్ష్యమని సంస్థ ఛైర్మన్ విక్రమ్ వుప్పాల తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లలో మరింతగా విస్తరిస్తామని పేర్కొన్నారు.

## విజయా డయాగ్నొస్టిక్స్ ఆదాయం రూ.205 కోట్లు

**ఈనాడు, హైదరాబాద్:** రోగ నిర్ధారణ సేవల సంస్థ విజయా డయాగ్నొస్టిక్స్, అక్టోబరు-డిసెంబరులో రూ.205.21 కోట్ల ఆదాయంపై రూ.43.17 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గత ఆర్థిక సంవత్సరం డిసెంబరు త్రైమాసికంలో ఆదాయం రూ.168.98 కోట్లు, నికర లాభం రూ.35.29 కోట్లుగా ఉన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-డిసెంబరుకు ఆదాయం రూ.894.82 కోట్లు, నికర లాభం రూ.125.04 కోట్లుగా ఉన్నాయి. కొత్తగా ప్రారంభించిన హబ్‌లను స్థిరీకరించడం, మరిన్ని చిన్న యూనిట్లు ఏర్పాటు చేయడం, అత్యాధునిక సాంకేతికతలో పెట్టుబడులు పెట్టడంపై దృష్టి సారిస్తున్నట్లు సంస్థ ఎండీ, సీఈఓ సుప్రితా రెడ్డి తెలిపారు.

# రిలయన్స్ చేతికి వెనెజువెలా చమురు!

## అమెరికా లైసెన్స్ పొందిన సంస్థ




వెనెజువెలా నుంచి ముడిచమురును నేరుగా కొనుగోలు చేయడానికి, అమెరికా నుంచి సాధారణ లైసెన్స్‌ను ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ (ఆర్‌ఐఎల్) పొందింది. ప్రపంచంలోనే, ఒకేచోట అతి పెద్ద రిఫైనింగ్ సముదాయాన్ని గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో కంపెనీ నిర్వహిస్తున్న ఆర్‌ఐఎల్, ఇందుకోసం భారీఎత్తున చమురు దిగుమతి చేసుకుంటూ ఉంటుంది. పాశ్చాత్య దేశాల ఆంక్షల నేపథ్యంలో, రష్యా నుంచి చమురు దిగుమతులను సంస్థ నిలిపేసిన సంగతి విదితమే. వెనెజువెలా నుంచి చమురు దిగుమతులు ప్రారంభమైతే, రిలయన్స్ రిఫైనింగ్ మార్జిన్లూ బలోపేతం కానున్నాయి. గత నెలలో వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను నిర్బంధంలోకి తీసుకున్న అమెరికా, ఆ దేశ ముడిచమురు పరిశ్రమపై ఆంక్షలను సడలించింది. ఇప్పటివరకు ట్రేడర్ల ద్వారా వెనెజువెలా చమురును విక్రయించడానికి అమెరికా అనుమతి ఇచ్చింది. ఇప్పుడు ఆర్‌ఐఎల్‌కు లభించిన సాధారణ లైసెన్స్ వల్ల, ఏదైనా సంస్థ వెలికితీసిన లేదా ఆధీనంలో ఉన్న చమురును నేరుగా కొనుగోలు చేసే అధికారం లభిస్తుంది.

### ఆరేళ్లుగా ఆంక్షల చట్రంలో

వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో పాలనపై 2019-20లో అమెరికా ఆంక్షలు విధించింది. అప్పటివరకు వెనెజువెలా ముడిచమురును ఆర్‌ఐఎల్ కొనుగోలు చేసినా, అంతటితో ఆపేసింది. 2024లో తాత్కాలిక ఉపశమనం ఇవ్వడంతో, మళ్లీ చమురును కొనుగోలు చేసింది. ఈ ఏడాదిలో ట్రేడర్ల ద్వారా వెనెజువెలా విక్రయాలు ప్రారంభమయ్యాక.. అంతర్జాతీయ ట్రేడింగ్ సంస్థ విటోల్ నుంచి 2 మిలియన్ బ్యారెళ్లు కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదుర్చుకుంది. ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రభుత్వ రంగ సంస్థలు ఐఓసీ, హెచ్‌పీసీఎల్ కూడా 2 మిలియన్ బ్యారెళ్లు కొనుగోలు చేశాయి. ఇందులో 5 లక్షల బ్యారెళ్ల చమురును విశాఖపట్నంలోని యూనిట్‌కు హెచ్‌పీసీఎల్ కేటాయించిందని సమాచారం.

### రాయితీకి లభిస్తోంది

వెనెజువెలా ముడిచమురు (గ్రేడ్‌లు, ముఖ్యంగా ఒరినోకో ప్రాంతం నుంచి వచ్చేవి) సంక్లిష్టంగా, భారీగా ఉంటాయి. వీటిని సమర్థంగా ప్రాసెస్ చేసే సామర్థ్యాలు జామ్‌నగర్ రిఫైనరీలో ఉన్నాయి. రవాణా ఇబ్బందుల కారణంగా వెనెజువెలా చమురు కొంత రాయితీ ధరలకే లభిస్తోంది. దీనిని డీజిల్, కిరోసిన్, వంటగ్యాస్ (ఎల్‌పీజీ)గా మార్చొచ్చు. రిలయన్స్ రిఫైనింగ్ మార్జిన్‌లు పెరగడానికి ఇది దోహదం చేయనుంది.

## ఇంజినీరింగ్ ఉత్పత్తుల కోసం కొత్త ప్లాంటు

రూ.240 కోట్ల పెట్టుబడి: స్టాండర్డ్ ఇంజినీరింగ్

**ఈనాడు, హైదరాబాద్:** సమగ్ర ఇంజినీరింగ్ సేవలు అందించేందుకు తమ వ్యాపారాన్ని విస్తరిస్తున్నట్లు స్టాండర్డ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ వెల్లడించింది. ఇందుకోసం జిన్నారం దగ్గర రూ.240 కోట్లతో హెవీ ఇంజినీరింగ్ ఉత్పత్తుల విభాగాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు సంస్థ ప్రమోటర్, మేనేజింగ్ డైరెక్టర్ కందుల నాగేశ్వర రావు తెలిపారు. శుక్రవారం సంస్థకు కొత్త కార్పొరేట్ పేరును (స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ నుంచి స్టాండర్డ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ) ప్రకటించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. చమురు, గ్యాస్, న్యూక్లియర్ ప్లాంట్లలో ఉపయోగించే ఉత్పత్తుల తయారీ చేపట్టనున్నట్లు వివరించారు. తొలి దశలో రూ.120 కోట్లు పెట్టుబడి పెడుతున్నామని, 2027 జూన్‌లో ఉత్పత్తి ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. త్వరలోనే ఐటీ సంస్థలకూ విస్తరించబోతున్నట్లు తెలిపారు. కొత్త తరం సాంకేతికతల కోసం రూ.20 కోట్లతో పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## విరూపాక్ష ఐపీఓకు సెబీ అనుమతి

**ఈనాడు, హైదరాబాద్:** ఔషధ రంగంలోని హైదరాబాద్ సంస్థ విరూపాక్ష ఆర్గానిక్స్ లిమిటెడ్, తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) ప్రతిపాదనకు సెబీ అనుమతి లభించింది. పరిశోధన, అభివృద్ధి ఆధారంగా ఏపీఐలు, ఇంటర్మీడియట్ల తయారీలో నిమగ్నమైన ఈ సంస్థ.. ఐపీఓ ద్వారా రూ.740 కోట్లు సమీకరించేందుకు తాజా ఈక్విటీ షేర్లు జారీ చేయనుంది. వచ్చిన మొత్తంలో రూ.360 కోట్లను యూనిట్ల విస్తరణ, మూలధన అవసరాలకు, మిగిలిన మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగిస్తామంది. 2025 మార్చి 31 నాటికి కంపెనీ పోర్ట్‌ఫోలియోలో 23 ఏపీఐలు, 31 ఇంటర్మీడియట్లు ఉన్నాయి. 100కు పైగా దేశాల్లో 550 మంది కస్టమర్లకు విరూపాక్ష ఆర్గానిక్స్ సేవలు అందిస్తోంది. గంగవరం చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మామిళ్ల బాలసుబ్బారెడ్డి తదితరులు ప్రమోటర్లుగా ఉన్న ఈ కంపెనీ.. గత ఆర్థిక సంవత్సరంలో రూ.811 కోట్ల ఆదాయంపై, రూ.78 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది.

## పసిడి బాండులో రూ.3,449 పెట్టుబడిపై రూ.12,192 లాభం



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గతంలో జారీ చేసిన పసిడి బాండ్లలో పెట్టిన పెట్టుబడులపై మదుపర్లు భారీగా ప్రతిఫలాన్ని పొందుతున్నారు. తాజాగా 2019 ఆగస్టు 4న జారీ చేసిన 2019-20 సిరీస్-3 సార్వభౌమ పసిడి బాండ్ల (ఎస్‌జీబీ)కు తుది రిడెమ్షన్ ధరను, యూనిట్‌కు రూ.15,641గా నిర్ణయించారు. అప్పటి మేలిమి బంగారం ధర గ్రాము రూ.3,449 చొప్పున ఈ బాండ్లలో పెట్టుబడి పెడితే, ఇప్పుడు గ్రాముకు రూ.12,192 లాభాన్ని (353.49%) మదుపర్లు పొందనున్నారు. దీనికి వార్షిక వడ్డీ రేటు (2.5%) అదనం. ఈనెల 10 నుంచి 12 వరకు పసిడి ముగింపు ధరల సగటు ఆధారంగా, బాండ్‌కు తుది రిడెమ్షన్ ధరను నిర్ణయించారు.

## రూ.10,000 కోట్ల మూలనిధితో స్టార్టప్ ఇండియా 2.0 పథకం

రూ.10,000 కోట్ల మూలనిధితో స్టార్టప్ ఇండియా ఫండ్ ఆఫ్ ఫండ్స్ పథకం, రెండో దశకు ప్రభుత్వం శుక్రవారం ఆమోదం తెలిపింది. ప్రారంభ దశల్లో, డీప్-టెక్ పరిశోధనల్లో ఉన్న అంకుర సంస్థలకు ఇది ప్రోత్సాహం ఇస్తుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నూతన కార్యాలయం 'సేవా తీర్థ్'లో మొదటి రోజున పేదలు, అణగారిన వర్గాలు, రైతులు, యువ శక్తి, నారీ శక్తికి సంబంధించిన దస్త్రాలపై మోదీ సంతకం చేశారు. స్టార్టప్ ఇండియా ఫండ్ ఆఫ్ ఫండ్స్ 2.0కు ఆమోదం సహా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మోదీ తెలిపారు. రైసినా హిల్‌లోని రాష్ట్రపతి భవన్ సమీపంలోని సౌత్ బ్లాక్ భవనం నుంచి సరికొత్త సేవా తీర్థ్‌కు శుక్రవారం మారినట్లు మోదీ పేర్కొన్నారు. అంకుర సంస్థలకు మూలధనం అందించేందుకు 2016లో రూ.10,000 కోట్లతో ఫండ్ ఆఫ్ ఫండ్స్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వీటిని విజయవంతంగా వినియోగించిన తర్వాత, 2025-26 బడ్జెట్‌లో రూ.10,000 కోట్లతో రెండో దశను మంజూరు చేశారు.

## కోడి గుడ్లు



14న ఫారం వద్ద రైతు అమ్మకం ధరలు (నెక్) (100కు రూపాయలలో)

| | |
|---|---|
| హైదరాబాద్ | 510 |
| వరంగల్ | 512 |
| విజయవాడ | 525 |
| తూ/ప గోదావరి | 505 |
| విశాఖపట్నం | 505 |
| చిత్తూరు | 583 |

## తగ్గిన విదేశీ మారకపు నిల్వలు




భారత విదేశీ మారకపు నిల్వలు ఫిబ్రవరి 6తో ముగిసిన వారంలో 6.711 బిలియన్ డాలర్లు తగ్గి 717.064 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. విదేశీ మారకపు నిల్వల్లో కీలకమైన విదేశీ కరెన్సీ ఆస్తులు 7.661 బిలియన్ డాలర్లు పెరిగి 570.053 బిలియన్ డాలర్లకు చేరాయి. పసిడి నిల్వల విలువ 14.208 బిలియన్ డాలర్లు తగ్గి 123.476 బిలియన్ డాలర్లుగా నమోదైంది.

## ట్రాయ్ డీఎన్‌డీ యాప్‌లో అప్పీల్ ఫీచర్

**దిల్లీ:** అవాంఛిత కాల్స్, ఎస్ఎంఎస్‌లను నివారించేందుకు అందుబాటులో ఉన్న డు నాట్ డిస్టర్బ్ (డీఎన్‌డీ) యాప్‌లో అప్పీల్ ఫీచర్ తీసుకురావడానికి టెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ సన్నాహాలు చేస్తోంది. తమ ఫిర్యాదుల పరిష్కారం అసంతృప్తికరంగా ఉంటే, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడానికి ఈ ఫీచర్ వినియోగదారులకు దోహదపడుతుందని ట్రాయ్ ఛైర్మన్ అనిల్ కుమార్ లాహోటి తెలిపారు. కాల్ నాణ్యత గురించి వినియోగదారులు ఫిర్యాదులు చేయడానికి వీలుగా, నవీకరించిన మైకాల్ యాప్‌ను మార్చిలో విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. సరికొత్త డీఎన్‌డీ యాప్‌లో బహుభాషా సదుపాయాలు ఉంటాయన్నారు. ప్రాంతీయ భాషల్లో ఫిర్యాదు చేసేలా, మెరుగైన నిర్వహణ ఉండేలా, డ్యూయల్ సిమ్ పోర్ట్‌కు మద్దతు ఇచ్చేలా ఈ యాప్‌ను తీర్చిదిద్దుతామని వివరించారు.

## అక్టోబరు-డిసెంబరు త్రైమాసిక ఫలితాలు (రూ.కోట్లలో)

| కంపెనీ | నికర లాభం/(నష్టం) 2025-26 | నికర లాభం/(నష్టం) 2024-25 | మొత్తం ఆదాయం 2025-26 | మొత్తం ఆదాయం 2024-25 |
|---|---|---|---|---|
| ఫోర్టిస్ హెల్త్‌కేర్ | 197 | 254 | 2265 | 1928 |
| టీవీ టుడే | (0.14) | 8.73 | 212 | 232 |
| ఆల్కెమ్ ల్యాబ్స్1 | 653 | 641 | 3737 | 3374 |
| ఐనాక్స్ విండ్ | 127 | 111 | 1238 | 995 |
| క్రిసిల్2 | 241 | -- | 1082 | 913 |
| ఈఐడీ ప్యారీ | 437 | 416 | 10375 | 8838 |
| టొరెంట్ ఫార్మా3 | 635 | 503 | 3303 | 2809 |
| ఐనాక్స్ గ్రీన్ ఎనర్జీ | 25 | 6 | 112 | 74 |
| సీమెన్స్ ఎనర్జీ | 313 | 232 | 1911 | 1517 |

1) మధ్యంతర డివిడెండ్ రూ.43 2) డివిడెండ్ రూ.28 3)డివిడెండ్ రూ.29

## లీడ్ బ్యాంక్ పథకానికి కొత్త రూపు


నిబంధనల సవరణకు ఆర్‌బీఐ ప్రతిపాదనలు



**ముంబయి:** జిల్లా స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేసేందుకు 1969లో ప్రవేశపెట్టిన లీడ్ బ్యాంక్ పథకం (ఎల్‌బీఎస్)లో మార్పులు చేయాలని ఆర్‌బీఐ ప్రతిపాదించింది. ఇందుకోసం కొన్ని నిబంధనలను సవరిస్తూ, శుక్రవారం ముసాయిదాను విడుదల చేసింది. బ్యాంకులు, ప్రభుత్వ విభాగాలు, ఇతర అభివృద్ధి సంస్థలను సమన్వయం చేస్తూ, ప్రాధాన్య రంగాలకు రుణ మంజూరును పెంచడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. తాజా ప్రతిపాదనల ప్రకారం.. పథకం లక్ష్యాలు, నిర్మాణం, సభ్యత్వం, వివిధ వేదికల అజెండా, కీలక అధికారుల బాధ్యతలు, రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ), లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కార్యాలయాలను బలోపేతం చేయడం వంటి అంశాలపై దృష్టి సారించనున్నారు. ప్రతి జిల్లాలోనూ ఒక వాణిజ్య బ్యాంకును లీడ్ బ్యాంక్‌గా ఆర్‌బీఐ నియమిస్తుంది. రాష్ట్రంలోని అన్ని బ్యాంకుల కార్యకలాపాలను ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ బ్యాంకులు సమన్వయం చేస్తాయి. రుణాల మంజూరులో ఎదురయ్యే సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో చర్చిస్తూ, బ్యాంకులకు అవసరమైన సహకారాన్ని అందిస్తాయి. ముఖ్యంగా రోడ్లు, డిజిటల్ కనెక్టివిటీ, శాంతిభద్రతలు, నిరంతర విద్యుత్ సరఫరా వంటి మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వంతో సంప్రదింపులు నిర్వహిస్తూ, ప్రతి ప్రాంతానికి బ్యాంకింగ్ సేవలు అందేలా చూడాలి. రుణ ప్రణాళికల రూపకల్పనలో క్షేత్రస్థాయి నుంచి పరిశీలించాలని ముసాయిదాలో పేర్కొన్నారు.

## స్పెక్ట్రమ్.. ఆస్తి కాదు

ఖాతా పుస్తకాల్లో టెలికాం సంస్థలు అలా చూపించరాదు: సుప్రీం



**దిల్లీ:** టెలికాం కంపెనీలకు కేటాయించిన స్పెక్ట్రమ్ అనేది ఆస్తి కాదని, దివాలా స్మృతి(ఐబీసీ) ప్రక్రియలోకి అది రాదని సుప్రీం కోర్టు శుక్రవారం వెల్లడించింది. స్పెక్ట్రమ్‌కు ఓ వైపు యజమాని, ట్రస్టీగా కేంద్ర ప్రభుత్వం, మరో వైపు నియంత్రణాధికార సంస్థగా ట్రాయ్ కలిసి 'మొత్తం టెలికాం పరిపాలనా భాగాన్ని' నిర్వహిస్తున్నాయని న్యాయమూర్తులు జస్టిస్ పి.ఎస్. నరసింహా, జస్టిస్ ఎ.ఎస్. చందూర్కర్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. 'స్పెక్ట్రమ్ లైసెన్సు, కేటాయింపు అనేది ఎప్పటికీ దేశ టెలికాం చట్టాలకు (టెలిగ్రాఫ్ యాక్ట్ 1885, వైర్‌లెస్ టెలిగ్రఫీ యాక్ట్ 1993, ట్రాయ్ యాక్ట్ 1997) లోబడి, ఆయా నియమ నిబంధనలను పాటించాల్సి ఉంటుంద'ని తెలిపింది. టెలికాం సర్వీస్ ప్రొవైడర్ల (టీఎస్‌పీ)కు కేటాయించిన స్పెక్ట్రమ్‌ను కంపెనీలు తమ ఖాతాల్లో 'ఆస్తి' (అసెట్)గా చూపించజాలవని, దివాలా స్మృతి 2016 ప్రక్రియ కిందకు స్పెక్ట్రమ్‌ను తీసుకురాలేరని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.


NCL GROUP
AN ISO 9001 : 2015 COMPANY

**NCL INDUSTRIES LTD**

7th Floor, NCL Pearl, Near Rail Nilayam, SD Road, Secunderabad - 500026

CIN: L33130TG1979PLC002521 www.nclind.com

**31 డిసెంబరు 2025 తో ముగిసిన త్రైమాసిక మరియు తొమ్మిది నెలల కాలానికి ఆడిట్‌కాని స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక ఫలితాల సారాంశం**

(రూ.లక్షల్లో)

| వివరాలు | స్వతంత్రమైనవి: 31-12-2025 తో ముగిసిన త్రైమాసికం | 30-9-2025 తో ముగిసిన త్రైమాసికం | 31-12-2024 తో ముగిసిన త్రైమాసికం | 31-12-2025 తో ముగిసిన తొమ్మిది నెలలు | 31-12-2024తో ముగిసిన తొమ్మిది నెలలు | 31-3-2025తో ముగిసిన సంవత్సరం | ఏకీకృతమైనవి: 31-12-2025 తో ముగిసిన త్రైమాసికం | 30-9-2025 తో ముగిసిన త్రైమాసికం | 31-12-2024 తో ముగిసిన త్రైమాసికం | 31-12-2025తో ముగిసిన తొమ్మిది నెలలు | 31-12-2024తో ముగిసిన తొమ్మిది నెలలు | 31-3-2025తో ముగిసిన సంవత్సరం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| మొత్తము ఆదాయం | (ఆడిట్‌కానివి) | | | | | ఆడిటెడ్ | (ఆడిట్‌కానివి) | | | | | ఆడిటెడ్ |
| సదరు వ్యవధికి నికర లాభం (పన్ను మరియు అసాధారణ ఐటంలకు ముందు) | 35,063.18 | 35,270.75 | 34,618.34 | 1,04,616.95 | 1,03,981.38 | 1,43,113.45 | 35,063.18 | 35,270.45 | 34,647.45 | 1,04,616.95 | 1,04,011.09 | 1,43,200.97 |
| పన్నుకు ముందు (అసాధారణ ఐటంల తర్వాత) వ్యవధికి నికర లాభం | 2,339.69 | 3,881.36 | 569.60 | 9,822.21 | 4,409.74 | 5,298.87 | 2,334.94 | 3,890.40 | 531.76 | 9,835.03 | 4,341.71 | 5,286.43 |
| | 2,339.69 | 2,904.15 | 569.60 | 8,845.00 | 3,403.41 | 4,292.54 | 2,334.94 | 2,913.19 | 531.76 | 8,857.82 | 3,335.38 | 4,280.10 |
| పన్ను తర్వాత (అసాధారణ ఐటంల తర్వాత) వ్యవధికి నికర లాభం | 1,325.98 | 1,973.73 | 335.84 | 5,320.72 | 1,894.39 | 2,538.26 | 1,324.42 | 1,989.55 | 298.00 | 5,341.37 | 1,826.36 | 2,519.73 |
| సదరు వ్యవధికి (పన్నులో నికరం) మొత్తం సమగ్ర ఆదాయం | 1,325.98 | 1,973.73 | 335.84 | 5,320.72 | 1,894.39 | 2,515.78 | 1,324.42 | 1,989.55 | 298.00 | 5,341.37 | 1,826.36 | 2,497.25 |
| చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ ఒక్కొక్కటి రూ.10/-) | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 |
| రిజర్వులు (గత సంవత్సరంలోని ఆస్తి అప్పులపట్టీలో చూపినవిధంగా రివాల్యుయేషన్ రిజర్వు మినహా) | - | - | - | - | - | 81,915.21 | - | - | - | - | - | 81,300.93 |
| వాటా ఒక్కంటికి ఆర్జనలు (ఒక్కొక్కటి రూ.10/-) (వార్షికరించబడలేదు) బేసిక్ మరియు డైల్యూటెడ్ | 2.93 | 4.36 | 0.74 | 11.76 | 4.19 | 5.56 | 2.93 | 4.40 | 0.66 | 11.81 | 4.04 | 5.52 |

1. సెబిచే జారీచేయబడిన మార్గదర్శకాలు మరియు ఇండియాలో సాధారణంగా అంగీకరించబడిన ఇతర గణక సూత్రాలు మరియు వీటి క్రింద జారీచేయబడిన సంబంధిత రూల్స్‌తో చదువుకోవల్సిన కంపెనీల చట్టం 2013 ("చట్టం")లోని సెక్షన్ 133 క్రింద నిర్దేశించబడిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ ("ఇండ్ ఎఎస్")కు అనుగుణంగా 31 డిసెంబరు 2025తో ముగిసిన త్రైమాసిక/తొమ్మిది నెలల కాలానికి పైఫలితాలు తయారుచేయబడినవి. 2. పై ఫలితాలను ఆడిట్ కమిటీ సమీక్షించినది మరియు ఆపై బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు 13 ఫిబ్రవరి 2026న జరిగిన తమ సమావేశంలో దీని వెల్లడిలో పైఫలితాలను ఆమోదించారు. 3. సెబి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిల వద్ద దాఖలు చేయబడిన ఆర్థిక ఫలితాల వివరమైన ఫార్మేటే పైఫలితాల సారాంశం. ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల పూర్తి ఫార్మేట్ బాంబే స్టాక్ ఎక్స్ఛేంజి లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (www.bseindia.com) మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి ఆఫ్ ఇండియా లిమిటెడ్ (www.nseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్ (www.nclind.com) పై లభిస్తుంది.

**2. ఎఫ్‌వై 2025-26 మరియు రికార్డు తేది కొరకు మధ్యంతర డివిడెండ్**

ఆర్థిక సంవత్సరం 2025-26 కొరకు ఒక్కొక్కటి రూ.10/-ల ఈక్విటీ వాటాపై వాటా ఒక్కంటికి రూ.1.50 పై. (అనగా 15%) మధ్యంతర డివిడెండ్‌ను కూడా బోర్డు ప్రకటించినది. కంపెనీ సభ్యుల రిజిస్టరులో శనివారం, 21 ఫిబ్రవరి 2026 (రికార్డు తేది) నాటికి పేర్లుగల కంపెనీ ఈక్విటీ వాటాదార్లకు మధ్యంతర డివిడెండ్ చెల్లించబడును. మధ్యంతర డివిడెండ్ 14 మార్చి 2026లోగా అరులైన వాటాదార్లకు చెల్లించబడును.

హైదరాబాద్
13-2-2026

బోర్డు ఉత్తర్వు మేరకు
ఎన్‌సిఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తరపున

కె.రవి
వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్

NAGARJUNA CEMENT | NAGARJUNA RMC Powering Constructions | BISON PANEL Cement Bonded Particle Board | BISON Lam Pre-laminated Cement Particle Board | NCLdoor™ Fit it. Forget it.

# Fidelity, Accel Lead $160–170m Investment Round in Spinny

**Pranav Mukul**

**New Delhi:** Used-car sales firm Spinny has closed a $160-170 million funding round led by US-based investors Fidelity and Accel Leaders Fund, people in the know said.

The transaction includes $90 million of primary capital, with the remaining being sold by early investors Blume Ventures and Fundamentum. Other existing investors also participated in the round, said Spinny.

Fidelity and WestBridge Capital bought shares through the secondary portion, with the blended valuation of the company being $1.4-1.5 billion, according to one of the persons cited earlier.

### On the Move

**Transaction includes $90 m** of primary capital with the remaining being sold by early investors Blume Ventures and Fundamentum



**Fidelity, WestBridge** Capital bought shares through the secondary portion with the blended valuation of the co being **$1.4-1.5 b**

On Thursday, Fidelity's investment in Spinny received a nod from the Competition Commission of India (CCI).

The US crossover fund has acquired around 6-7% stake in Spinny.

The Gurgaon-based company, which competes with SoftBank-backed Cars24 and Peak XV Partners-backed CarDekho, is on track to post a 30% revenue growth in fiscal 2026, another person said.


In FY25, Spinny reported Rs 4,746 crore in operating revenue, up 25% from FY24. In fiscal 2025, the company's net loss reduced by 28% to Rs 424 crore on the back of improved operating performance and better unit economics.

Spinny also acquired vehicle servicing startup GoMechanic in November last year in a ₹450-crore cash and stock deal as it expands its bouquet of offerings. Email queries sent to Spinny founder and CEO Niraj Singh remained unanswered.

Fidelity, Accel, WestBridge, Blume and Fundamentum did not respond to ET's queries.

The latest financing round is the second such of a similar size for Spinny in less than a year – after it closed an extended $161-million funding from Accel Leaders Fund and WestBridge in June last year. That was not only the first big funding round since the go-go period of 2021 for Spinny, but also in the broader used-car sales and classifieds space.

Cars24 raised $329 million in December 2021, led by Alpha Wave Global, valuing the company at $3.3 billion.




(See Regulation 47 of the SEBI (LODR) Regulations, 2015)

## UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER / NINE MONTHS ENDED ON DECEMBER 31, 2025

(₹ in Crore)

| Sr No. | Particulars | STANDALONE | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | Quarter Ended | | | Nine Months Ended | | Year ended |
| | | 31/12/2025 (Unaudited) | 30/09/2025 (Unaudited) | 31/12/2024 (Unaudited) | 31/12/2025 (Unaudited) | 31/12/2024 (Unaudited) | 31/03/2025 (Audited) |
| 1 | Total Income from Operations (net) | 579.15 | 527.58 | 653.41 | 1,839.33 | 2,064.55 | 2,850.84 |
| 2 | Net Profit for the period (before Tax and Exceptional items) | 181.51 | 159.51 | 180.35 | 565.71 | 612.47 | 896.72 |
| 3 | Net Profit for the period before tax (after Exceptional items) | 181.51 | 633.94 | 180.35 | 1,040.14 | 612.47 | 896.72 |
| 4 | Net Profit for the period after tax (after Exceptional items) | 135.15 | 470.35 | 148.72 | 769.63 | 462.47 | 687.86 |
| 5 | Total Comprehensive Income for the period [Comprising Profit for the period after tax and Other Comprehensive Income (after tax)] | 109.44 | 449.35 | 111.32 | 746.58 | 495.68 | 618.01 |
| 6 | Equity Share Capital | 63.60 | 63.60 | 63.60 | 63.60 | 63.60 | 63.60 |
| 7 | Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet) | | | | | | 6,309.83 |
| 8 | Earning Per Share (of ₹ 2/- each) (for continuing and discontinued operations) (not annualised for the Quarter)- | | | | | | |
| | 1. Basic: (₹) | 4.25 | 14.79 | 4.68 | 24.20 | 14.54 | 21.63 |
| | 2. Diluted: (₹) | 4.25 | 14.79 | 4.68 | 24.20 | 14.54 | 21.63 |

(₹ in Crore)

| Sr No. | Particulars | CONSOLIDATED | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | Quarter ended | | | Nine Months Ended | | Year ended |
| | | 31/12/2025 (Unaudited) | 30/09/2025 (Unaudited) | 31/12/2024 (Unaudited) | 31/12/2025 (Unaudited) | 31/12/2024 (Unaudited) | 31/03/2025 (Audited) |
| 1 | Total Income from Operations (net) | 579.15 | 527.58 | 653.42 | 1,839.33 | 2,064.56 | 2,850.84 |
| 2 | Net Profit for the period (before Tax and Exceptional items) | 179.34 | 155.27 | 179.66 | 559.04 | 610.88 | 895.77 |
| 3 | Net Profit for the period before tax (after Exceptional items) | 179.34 | 629.70 | 179.66 | 1,033.47 | 610.88 | 895.77 |
| 4 | Net Profit for the period after tax (after Exceptional items) | 133.06 | 465.75 | 147.66 | 762.58 | 459.57 | 685.79 |
| 5 | Total Comprehensive Income for the period [Comprising Profit for the period after tax and Other Comprehensive Income (after tax)] | 107.35 | 444.75 | 110.26 | 739.53 | 492.78 | 615.94 |
| 6 | Equity Share Capital | 63.60 | 63.60 | 63.60 | 63.60 | 63.60 | 63.60 |
| 7 | Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet) | | | | | | 6,348.14 |
| 8 | Earning Per Share (of ₹ 2/- each) (for continuing and discontinued operations) (not annualised for the Quarter)- | | | | | | |
| | 1. Basic: (₹) | 4.18 | 14.65 | 4.64 | 23.98 | 14.45 | 21.57 |
| | 2. Diluted: (₹) | 4.18 | 14.65 | 4.64 | 23.98 | 14.45 | 21.57 |

**Note:** The above is an extract of the detailed format of Financial Results for the Quarter and Nine months ended on 31st December 2025 filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015 and SEBI Circular No. CIR/CFD/FAC/62/2016 dated 5th July 2016. The full format of the Financial Results for the Quarter and Nine months ended on 31st December 2025 alongwith Explanatory Notes is available on the Stock Exchange websites. (www.nseindia.com and www.bseindia.com).

For and on behalf of the Board of Directors

Place : Ahmedabad
Date : 13-02-2026

**Roopwant Singh, IAS**
**Managing Director**

Scan to View Financial Results

**Gujarat Mineral Development Corporation Ltd.**
(A Government of Gujarat Enterprise)
CIN: L14100GJ1963SGC001206
Khanij Bhavan, 132 Feet Ring Road, Near University Ground, Vastrapur, Ahmedabad – 380 052

Great Place To Work. Certified

# NCL INDUSTRIES LTD

NCL GROUP
AN ISO 9001 : 2015 COMPANY

7th Floor, NCL Pearl, Near Rail Nilayam, SD Road, Secunderabad - 500026
CIN: L33130TG1979PLC002521 www.nclind.com

## EXTRACT OF UNAUDITED STANDALONE AND CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND NINE MONTHS ENDED 31ST DECEMBER 2025

(₹ in Lakhs)

| PARTICULARS | STANDALONE | | | | | | CONSOLIDATED | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | Quarter ended 31.12.2025 | Quarter ended 30.09.2025 | Quarter ended 31.12.2024 | Nine Months ended 31.12.2025 | Nine Months ended 31.12.2024 | Year ended 31.03.2025 | Quarter ended 31.12.2025 | Quarter ended 30.09.2025 | Quarter ended 31.12.2024 | Nine Months ended 31.12.2025 | Nine Months ended 31.12.2024 | Year ended 31.03.2025 |
| | (Unaudited) | | | | | Audited | (Unaudited) | | | | | Audited |
| Total Income | 35,063.18 | 35,270.75 | 34,618.34 | 1,04,616.95 | 1,03,981.38 | 1,43,113.45 | 35,063.18 | 35,270.45 | 34,647.45 | 1,04,616.95 | 1,04,011.89 | 1,43,200.97 |
| Net Profit for the period (before tax and Exceptional items) | 2,339.69 | 3,881.36 | 569.60 | 9,822.21 | 4,409.74 | 5,298.87 | 2,334.94 | 3,890.40 | 531.76 | 9,835.03 | 4,341.71 | 5,286.43 |
| Net Profit for the period before tax (after Exceptional items) | 2,339.69 | 2,904.15 | 569.60 | 8,845.00 | 3,403.41 | 4,292.54 | 2,334.94 | 2,913.19 | 531.76 | 8,857.82 | 3,335.38 | 4,280.10 |
| Net Profit for the period after tax (after Exceptional items) | 1,325.98 | 1,973.73 | 335.84 | 5,320.72 | 1,894.39 | 2,538.26 | 1,324.42 | 1,989.55 | 298.00 | 5,341.37 | 1,826.36 | 2,519.73 |
| Total Comprehensive Income (Net of tax) for the period | 1,325.98 | 1,973.73 | 335.84 | 5,320.72 | 1,894.39 | 2,515.78 | 1,324.42 | 1,989.55 | 298.00 | 5,341.37 | 1,826.36 | 2,497.25 |
| Paid up Equity Share Capital (Face Value of Rs. 10/- Each) | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 |
| Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet of Previous year) | - | - | - | - | - | 81,915.21 | - | - | - | - | - | 81,300.93 |
| Earnings per Share (of Rs.10/-each) (not annualised) Basic & Diluted | 2.93 | 4.36 | 0.74 | 11.76 | 4.19 | 5.56 | 2.93 | 4.40 | 0.66 | 11.81 | 4.04 | 5.52 |

**1. The above results for the quarter/nine months ended 31st December 2025 have been prepared in accordance with Indian Accounting Standards ("Ind AS") prescribed under section 133 of the Companies Act 2013 ("the Act") read with the relevant rules issued thereunder and other accounting principles generally accepted in India and the guidelines issued by SEBI. 2. The Audit Committee has reviewed the above results and later the Board of Directors approved the above results and its release in their meeting held on 13th February, 2026. 3. The above is an extract of the detailed format of the Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of SEBI (Listing and Other Disclosure Requirements) Regulations 2015. The full format of the Unaudited Financial Results are available on the web sites of Bombay Stock Exchange Ltd (www.bseindia.com) and The National Stock Exchange of India Ltd (www.nseindia.com), and the Company's web site (www.nclind.com).**

### 2. Interim Dividend for FY 2025-26 & Record Date

**The Board also declared Interim Dividend of Rs.1.50 Ps per share (i.e 15 %) on the Equity Share of Rs.10/- each for the financial year 2025-26. The Interim Dividend will be paid to the Company's equity shareholders whose names appear in the Register of Members of the Company as on Saturday, the 21st February, 2026. (Record Date). The Interim Dividend will be paid to eligible shareholders on or before 14th March 2026.**

**Hyderabad**
**13-02-2026**

By Order of the Board
For **NCL Industries Limited**

**K. Ravi -**
VICE CHAIRMAN AND MANAGING DIRECTOR

NAGARJUNA CEMENT | NAGARJUNA RMC | BISON PANEL Cement Bonded Particle Board | BISON Lam Pre-laminated Cement Particle Board | NCLdoor Fit it. Forget it.

# LUPIN LIMITED

**Registered Office:** 3rd Floor, Kalpataru Inspire, Off Western Express Highway, Santacruz (East), Mumbai - 400 055.
**Corporate Identity Number:** L24100MH1983PLC029442
**Tel:** (91-22) 6640 2323, **E-mail:** info@lupin.com, **Website:** www.lupin.com

## EXTRACT OF UNAUDITED CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND NINE MONTHS ENDED DECEMBER 31, 2025

(₹ in million)

| Particulars | Quarter Ended 31/12/2025 (Unaudited) | Quarter Ended 30/09/2025 (Unaudited) | Quarter Ended 31/12/2024 (Unaudited) | Nine Month Ended 31/12/2025 (Unaudited) | Nine Months Ended 31/12/2024 (Unaudited) | Year Ended 31/03/2025 (Audited) |
|---|---|---|---|---|---|---|
| **1) Total Revenue from operations** | **71,675.2** | **70,475.1** | **57,677.1** | **204,833.7** | **170,407.7** | **227,079.0** |
| 2) Net Profit / (Loss) for the period before tax (before exceptional and/or extraordinary items) | 19,486.1 | 20,069.7 | 10,712.7 | 53,711.4 | 31,191.6 | 40,150.0 |
| 3) Net Profit / (Loss) for the period before tax (after exceptional and/or extraordinary items) | 15,220.4 | - | 10,712.7 | 49,445.7 | 31,191.6 | 40,150.0 |
| **4) Net Profit / (Loss) for the period after tax (after exceptional and/or extraordinary items)** | **11,805.1** | **14,848.3** | **8,588.6** | **38,868.2** | **25,238.8** | **33,062.6** |
| **5) Net Profit / (Loss) for the period after tax attributable to owners of the Company** | **11,755.5** | **14,779.2** | **8,551.6** | **38,725.2** | **25,091.0** | **32,816.2** |
| 6) Total Comprehensive Income / (Loss) for the period [comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income / (Loss) (after tax)] | 12,957.0 | 15,734.9 | 7,365.9 | **42,465.1** | 23,953.3 | 31,901.9 |
| 7) Paid up equity share capital (Face value of ₹ 2/- each) | 913.7 | 913.6 | 912.5 | 913.7 | 912.5 | 913.2 |
| 8) Other equity (as shown in the Audited Balance Sheet) | | | | | | 171,121.8 |
| 9) Earnings Per Share (Face value of ₹ 2/- each) (Not annualised for the quarters and nine months ended) | | | | | | |
| (A) Before exceptional items | | | | | | |
| a) Basic (in ₹) : | 32.97 | 32.36 | 18.75 | 92.02 | 55.02 | 71.95 |
| b) Diluted (in ₹) : | 32.88 | 32.28 | 18.69 | 91.77 | 54.85 | 71.69 |
| (B) After exceptional items | | | | | | |
| a) Basic (in ₹) : | 25.74 | 32.36 | 18.75 | 84.79 | 55.02 | 71.95 |
| b) Diluted (in ₹) : | 25.67 | 32.28 | 18.69 | 84.56 | 54.85 | 71.69 |

**NOTES:**

1. Key numbers of Standalone Results are as under:

(₹ in million)

| Particulars | Quarter Ended 31/12/2025 (Unaudited) | Quarter Ended 30/09/2025 (Unaudited) | Quarter Ended 31/12/2024 (Unaudited) | Nine Months Ended 31/12/2025 (Unaudited) | Nine Months Ended 31/12/2024 (Unaudited) | Year Ended 31/03/2025 (Audited) |
|---|---|---|---|---|---|---|
| Total Revenue from operations | 45,011.9 | 40,682.8 | 42,080.0 | 142,780.6 | 124,818.3 | 169,675.0 |
| Profit / (Loss) Before Tax (before exceptional items) | 15,017.8 | 10,431.3 | 12,942.8 | 51,330.6 | 33,612.5 | 49,143.4 |
| Profit / (Loss) Before Tax (after exceptional items) | 8,679.4 | 16,358.1 | 12,170.6 | 50,919.0 | 32,840.3 | 48,371.2 |
| Profit / (Loss) After Tax (after exceptional items) | 7,174.5 | 13,573.5 | 9,846.7 | 42,028.7 | 26,816.1 | 39,729.6 |

(2) The above Results were reviewed by the Audit Committee and thereafter approved and taken on record by the Board of Directors at their meeting held on February 12, 2026.

(3) The above is an extract of the detailed format of the Financial Results for the quarter and nine months ended December 31, 2025 filed with the Stock Exchanges under Regulation 33 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Consolidated and Standalone Financial Results are available on the Stock Exchange websites, www.bseindia.com and www.nseindia.com and on the Company's website www.lupin.com/investors/reports-filings/. The same can be accessed by scanning the below QR code.

Place : Mumbai
Date : February 12, 2026

By order of the Board
**For Lupin Limited**

**Nilesh D. Gupta**
Managing Director
DIN: 01734642